# ఎలక్షన్లొస్తున్నాయ్

గోపరాజు రంగారావు



అది ఏ ఆఫీసు? ఎక్కడున్నది? వగైరాలు అడగకండి. దేశంలోని అనేక ఆఫీసుల్లాగానే ఒక పెద్ద ఆఫీసది. వాళ్ళకి యూనియన్లున్నాయి. సహకార సంఘాలున్నాయి. కోపరేటివ్ క్యాంటీన్లున్నాయి. వాటికి కమిటీలున్నాయి. ఏడాది–ఏడాది ఎలక్షన్లు, ప్రచారాలున్నాయి- ఖర్చులున్నాయి.

ఎల్లారావు, పుల్లారావులున్నారు. శాస్త్రి, శర్మ, అవధాన్లున్నారు అమర్, అక్బర్, ఆంథోనీలున్నారు. రెడ్డి, నాయుడు, రాజు, కూడ ఉన్నారు. 'ఆ' లోచన 'ఆ'లోచన, 'కుమారి', 'మణి'లున్నారు.

ఎప్పట్లాగానే ఏ 'ఎల్లారావో'-'పుల్లారావో' క్యాంటీను ప్రెశిడెంటుగా పోటీ లేకుండా ఎన్నికయ్యుంటే గొడవేలేదు. ఈ సారి అలా జరగలేదు. కనుకనే ఆ విషయం యింత దూరం వచ్చింది.

ఉద్యోగాల్లో చేరిన మరుక్షణం మంచి 'ఏ' అండ్' 'పి' రావులు ఉద్యోగుల వెల్ ఫేర్ కోసం కంకణం కట్టుకొన్నారు. చెట్టాపట్టా లేసుకొని పదవులు పంచుకొన్నారు. ఎంతో ఆదర్శప్రాయంగా సేవలు చేస్తున్నారింతవరకు.

కారణం తెలీదుకాని ఈసారి మాత్రం పోటీకి తలబడ్డారిద్దరూ.

దాంతో, ప్రక్కవాడి చావు బతుకులతో ప్రమేయం లేకుండా కాగితాల్లో తలలు దూర్చి పనులు చేసుకొనే లోకం చిక్కుల్లో పడింది- ఎవరిని ఎన్నుకోవాలో తెలియక.

ఎల్లారావొచ్చి "క్యాంటీను ప్రెశిడెంటుగా నేనుంటా" నంటే తలూపారు జనం.

మర్నాడు పుల్లారావొచ్చి అదేమాటంటే దానికీ బుర్ర లాడించారు ఆనవాయితీగా.

రెండోసారి ఎల్లారావొచ్చి తన పోటీ గురించి వివరిస్తుంటే ఏదోలే అనుకొన్నారు. కానీ పుల్లారావు కాగితాలు కొట్టించి పంచుతూ వచ్చేసరికి కనుబొమ్మ లెగరేసి తలలు గోక్కోటం మొదలుపెట్టారు జనం.

ఆరోజు

కాస్త తీరిక చిక్కేసరికి శర్మకి ఈ విషయంలో ఆరా తీద్దామనిపించింది. చిటికె వేసి, సీట్లోంచి లేచి ఎవరో ఒకరు దొరక రాన్న ధీమాతో క్యాంటీనుకేసి బయలు దేరాడు.

చెట్టుక్రింద సీతాపతి, రెడ్డితో ఎల్లారావున్నాడు. "రా!గురూ" అని నలుగురూ కలసి క్యాంటీన్లోకి దూరారు.

మరోచెట్టు క్రింద సిగరెట్టు కాల్చుకొంటున్న పుల్లారావిది చూసి కలవరపడ్డాడు ఏంతో.

రెడ్డివచ్చి సీట్లో కూర్చొని కలం తీసే లోగా "మార్నింగ్ రెడ్డం"టూ ప్రక్కకు చేరాడు పుల్లారావు.

"కాస్త మాట్లాడాలి, కాఫీతాగొద్దాం"

"ఇప్పుడొద్దులే, సంగతేమిటని" రెడ్డడిగాడు.

"బిజీగున్నట్లున్నావు, తరువాత మాట్లాడుతానులే"నని లేచాడు పుల్లారావు సీట్లోకూర్చోబోతున్న ఎల్లారావిది చూశాడు.

మరొకొన్నిలాంటి సంఘటనలే జరిగాయి, మరో రెండు, మూడు రోజుల్లో.

ఒకరోజు-

"లాష్టటరం ప్రెశిడెంటువిగా ఈసారి నాకు ఛాన్సివ్, మళ్ళీ నేనడగనని" పుల్లారావంటే "కాదన్నాడు ఎల్లారావు" అని డిక్లేర్ చేశాడు సుబ్బారావు.

"కరెక్ట్, ఎప్పుడూ వాడేనా?" అవధాన్ల సమర్థన.

"కంటిన్యూ అవుతే తప్పేమిటోయ్" రెడ్డి సవాల్ విసిరాడు.

మీరు నేడే సభ్యులుగా చేరండి!

స్వామి అయ్యప్ప గ్రూప్

ప్రారంభ తేది.
15-10-78

మొదటి నెల రు. 18/-
తదుపరి
రు 11/- చొప్పున
12 నెలలు చెల్లించండి.
తదుపరి రు 10/-
చెల్లించి
బ్యాంకుగ్యారంటీ
పొందండి!

ఆంధ్రప్రదేశ్
సేవింగ్స్&ఫైనాన్స్
పి.బి. నెం. 47
రాజమండ్రి-533101

బ్రాంచి :— టి. వి. రాఘవయ్య పార్కు ఎదుట, బందరు రోడ్. విజయవాడ— 2;
రీజనల్ ఆఫీస్ :—నాంపల్లి స్టేషన్ రోడ్, 5-8-10, హైదరాబాద్;
బ్రాంచీలు :— కర్నూలు, ఆదోని, అనంతపూర్, కడప, రాజంపేట,ఏలూరు,నూజివీడు, కొయ్యలగూడెం, మందడం, నల్గొండ, ఖమ్మం, కొత్తగూడెం, బూర్గంపాడు.

# ఎలక్షన్లొస్తున్నాయ్

'వాడు తడిపొడని—అలా మాట్లాడకురెడ్డీ'

"భస్-నోర్‌మూయ్—నువ్ మాత్రం తక్కువా? "మీరిద్దర్నీ "ఈగిల్"లో చూడ్డా దానేను"

ఈ విధంగా సాగింది చర్చ.

చివరకిది సమస్యగా వచ్చి అందర్నీ వడ్డది.

చిన్నదేకదాని నిర్లక్ష్యంచేసేసరికి గజ్జిలా విగపాకింది ఆఫీసంతా.

"ఎ" క్యాంపు—"బి" క్యాంపులు తెరిచారు. ఆ సందర్భములో కాఫీలు—'కోకో' కోలాలు పంచారు.

ప్రొద్దుపోయిందాకా లైట్లు వెలగటం మొదలైంది ఆఫీసులో. ఎదురు ఇరానీ హోటల్లో "చా"కు గిరాకీ పెరిగింది.

మొత్తానికి కొద్దికొద్దిగా జనం చేరటం ఆరంభమైంది రెండు క్యాంపుల్లోను.

మరో రోజు సాయంత్రం—

నిల్వారావ్ పార్లే బిస్కట్ల ప్యాకెట్లతో స్టాఫ్ యిండ్లకు బయలుదేరారు.

"బి" పార్టీకిది తెలిసి "రేషన్"లో లభ్యమయ్యే చక్కెర తలాకాస్త పంచి ప్రచారాన్ని న్యూట్రల్ చేశారు.

'ఎ' వాళ్ళు రంగు, రంగుకాగితాలు వేయిస్తే

'బి' వాళ్ళు ఆర్టుపేపరు మీద అందంగా కొట్టించారు. అది చూసి 'ఎ' వాళ్ళు కాగితాలు అత్తర్లో ముంచి పంచారు.

ఎందుకయ్యా మీకీ తగాదాని ఎవరైనా అంటే...

"క్యాంటీనంతా తెగతిన్నాడు.—ఎక్కడ బైటపడి పోతుందోనని వాడి భయం" అనివకరంటే

"లేదు"— క్రితంసారి చేపట్టిన బృహత్ పథకాలు పూర్తికాలేదు—అవి పూర్తి చేసి విరమించు కొంటాానంటాడు రెండోమనిషి.

ప్రచారం జోరుపుంజుకొంది.

"మాదీ — మీదీ ఒకే కులం బ్రదర్"

"మన రెండూ ఒకే జిల్లా కద గురూ"

"మీ బామ్మరిది, మా బామ్మరిది ఒకే చెర్లో ఈతలు కొట్టారు గురూ"

ఇలా సాగింది ప్రచారం.

ఏ లింకు దొరక్కపోతే—

"మనిద్దరి జుట్లు రంగొకటే. అని వకరంటే

'వీదీ, వాదీ బట్టతలే కదోయ్' మరొకరు.

వస్తువర్‌లో కాఫీ వకరు పంపితే, లంచ్ టైములో "ఫాంటాలు" మరొకరు పస్సాయి.

'కాదన్న' వారికి 'ఈగిల్'లో సన్మానం.

సీట్లోనే కాదు, ఇక్కడా 'బిజినెస్' వుందని కొందరు బేరాలు మొదలెట్టారు.

కొందరు రంగు కాగితాలు పిల్లలాడుకోవడానికి, ఫైళ్లలో ఫ్లాగులకు పనికొస్తాయని పోగేస్తున్నారు.

రేపెలక్షన్ అనేసరికి, రోహిణిలో మిట్ట మధ్యాహ్నం విజయవాడలా వుంది ఆఫీసు వాతావరణం.

రాత్రి తెల్లవార్లూ దీపాలు వెలిగాయి.

శర్మ యింట్లో ఆబ్దీకం. అందుకని రాలేడేమోనని ఒక ముఠా బ్రాహ్మణ్ణి యిన్ఫ్లూయన్స్‌చేసి, తొందరగా శర్మని ఆఫీసుకు పంపే ఏర్పాట్లు కావించారు

రాత్రి దెబ్బకు 'హ్యాంగోవర్'తో వున్న నాయుడికి 'టాక్సీ' ఎరేంజి చేశారు వేరొకరు.

అప్పారావు కుర్రాడికి జ్వరమొస్తే ఆసుపత్రికి వెళితే ఆలస్యం అవుతుందని, ప్రయివేటు డాక్టరుకు చూపించి మందులు కొనిచ్చానని 'పాతిక' రూపాయలు పుచ్చుకొన్నాడు ఒక కార్యకర్త వక పార్టీ పద్దు.

ఇలా యిలా లాస్టు అవర్ ఎరేంజిమెంట్లు ఎన్నో జరిగాయి. నోట్లు కట్టలు విడిపోయాయి.

ఎంతకీ తెల్లవారదనుకొన్న రాత్రి, చివరకు వెలుగు చూసింది. రెండు ముఠాలు ఆయత్తమవుతున్నవి యుద్ధానికి.

ఆకాశవాణి ఆవులించి వార్తా ప్రసారం ప్రారంభించింది. అనివార్య కారణాలవల్ల అత్యాయిక పరిస్థితి ప్రకటించి, ప్రజలకున్న ప్రాధమికహక్కులను భోంచేసింది ప్రభుత్వం. దాంతో యిలాంటి వాటి అన్నిటికి స్వస్తి పలికింది.

గాలి పోయిన బుడగల్లాగా, విలవిల్లాడుతూ కూలబడ్డారు 'ఎ' అండ్'బి'రావులు.

ఈ పదిరోజుల నుంచి కట్టలు కట్టి పెట్టిన ప్రజాకార్యాలు పరిష్కరించటానికి ఆయత్తం అవుతున్నారు తమలో తాము పరిష్కారానికి రాలేని వైట్ కాలర్ మహాశయులు.